క్లుప్తంగా

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలోని షిరిడీ సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బయారెడ్డి దంపతులు ఆధ్వర్యంలో వేద పండితులు, రుత్వికల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, గంగా భగీరథ పూజ, స్వస్తి పుణ్యాహ వాచనము, నవగ్రహ పూజలు, కలశ స్థాపనము, రుద్రాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి, శ్రీ సాయినాథ పూజలు, గణపతి, నవగ్రహ, రుద్రహోమం, సాయినాథ హోమాలు నిర్వహించారు. అనంతరం 11:30 గంటలకు మహాపూర్ణాహుతి, తదుపరి పూర్ణకుంబాభిషేకం చేశారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ హోమంలో లయన్ నాగేశ్వరావు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

గణిత శాస్త్రంలో 'పై' ఆవిష్కరణ ఒక మైలురాయి

రాయచోటి టౌన్ : గణిత శాస్త్రంలో 'పై' ఆవిష్కరణ ఒక మైలురాయి లాంటిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలత పంకజ్ అన్నారు. మంగళవారం గణితశాస్త్రంలో అంతర్జాతీయ 'పై' దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణితంలో ఎన్నో విజయాలు భారతీయుల మేధస్సుతోనే సాధ్యమైందన్నారు. పై ఆవిష్కరణ, ప్రాముఖ్యత ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి డాక్టర్ మునియా నాయక్, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ వి. వెంకట్రావు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు జిలానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

గాలేరు- నగిరి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

చిట్వేలి : గాలేరు నగిరి సుజల స్రవంతి నీటిపారుదల ప్రాజెక్టుకు బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు మలిశెట్టి జతిన్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలకు తాగునీరు, సాగునీరు అందించాలని వారు కోరారు. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర సరుకులను కొనుగోలు చేయలేక పేద, మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారని జతిన్ ఆవేదన వ్యక్తం చేశారు. మందులపై 90శాతం రాయితీ ఇవ్వాలని (పేటెంట్ రైట్స్ ఉన్న మందులపైన కూడా) ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

18న సంత వేలంపాట

గాలివీడు : ఈ నెల 18వ తేదీ శనివారం పశువుల సంత, కూరగాయల సంత, బస్టాండ్ గేటుకు వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, సర్పంచ్ లక్ష్మీదేవమ్మలు పేర్కొన్నారు. మంగళవారం వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనదలచిన వారు శనివారం మధ్యాహ్నం 2 గంటలలోపు డిపాజిట్లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెల్లించాలన్నారు. పశువుల సంతకు రూ. 2 లక్షలు, కూరగాయల సంతకు రూ. 1.50 లక్షలు, బస్టాండ్ గేటుకు రూ. 50 వేలు నగదు రూపంలో డిపాజిట్లు చెల్లించిన వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనడానికి అర్హులవుతారన్నారు.

రుణాలు చెల్లించాలి


మాట్లాడుతున్న ఏపీఎం ఖాదర్ వలీ

వీరబల్లి : రుణాలు సక్రమంగా చెల్లించాలని ఏపీఎం ఖాదర్ వలీ కోరారు. మంగళవారం పెద్దవీడు గ్రామ సమాఖ్య-1 కార్యనిర్వాహక సమావేశం అధ్యక్షురాలు మున్నీ అధ్యక్షతన పాత పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించడం వలన అందరికీ అవసరానికి రుణాలు అందుతాయని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీ స్వాతి మాట్లాడుతూ మహిళలు అనీమియా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆకు కూరలు, కూరగాయలు, పాలు వంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఖాదీరుద్దీన్, వీఏఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంతాపం

గాలివీడు : తూముకుంట గ్రామం మదర్‌సాబ్ పల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు ఖాసీం (60) మృతిపట్ల ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, ఎంపీపీ జిల్లా సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు యదుభూషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్‌మొహిద్దీన్, సర్పంచ్‌లు చెన్నకేశవరెడ్డి, ఉమాపతిరెడ్డి, ఉమ, బాబాఫకృద్దీన్, ఎంపీటీసీలు, నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నులిపురుగుల నివారణకు కృషి చేద్దాం

రాయచోటి అర్బన్ : రక్తహీనత లేని భారత్ కోసం అందరూ సమష్టిగా కృషి చేద్దామని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శేషగిరిబాబు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని వాల్మీకివీధి అర్బన్ పీహెచ్‌సీ పరిధిలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రక్తహీనత లేని దేశం కోసం అందరం కృషి చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు వంట తయారు చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, వంటపాత్రలను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మోతాదులో పోషకాహారాన్ని పాఠశాల పిల్లలకు ఆహారంగా అందించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, పాఠశాల ప్రిన్సిపల్ లతా, వీరనరసింహులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యండపల్లె పీహెచ్‌సీలో..

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని యండపల్లె పీహెచ్‌సీ వైద్యురాలు దివ్యరాణి పిలుపు నిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం శిబ్యాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు యండపల్లె పీహెచ్‌సీ వైద్యబృందం ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వలన నీరసంగా ఉంటారన్నారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, ఎంఎల్‌హెచ్‌పీపీ శిరీష, సచివాలయం ఏఎన్ఎం అంజనమ్మ, ఆశ కార్యకర్తలు రమా దేవి, లతా, రెడ్డెమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి డిగ్రీ కళాశాలలో..

రాయచోటి : రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం జీవశాస్త్ర విభాగంలో ఎన్ఎస్ఎస్ రెడ్ రిబ్బన్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలతా పంకజ్ అధ్యక్షతన అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్


మాట్లాడుతున్న జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శేషగిరిబాబు


చిన్నమండెం: మాత్రను వేస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ డా.మధుసూదన్‌రెడ్డి

మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శరీరంలోని నులిపురుగుల నివారణా చర్యలు తీసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షణ చేసుకోవాలన్నారు. సచివాలయం ఏఎన్ఎం అనురాధ నులిపురుగులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర అధ్యాపకులు డా.మునియానాయక్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఫరూబాషా, రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్‌బెండజోల్ మాత్రలు

సిద్దవటం : నులిపురుగుల నివారణకు విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామని మాధవరం సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ తెలిపారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హ్యాపీ కిడ్స్‌హైస్కూల్, వెంకటేశ్వరపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో, పార్వతీపురం అంగన్‌వాడీ కేంద్రంలో, ఎస్‌బీవీడీ సభా హైస్కూల్‌లోని విద్యార్థులతో మధ్యాహ్నం అన్నం తిన్న తరువాత ఆల్‌బెండజోల్ మాత్రలను మింగించారు. కార్యక్రమాన్ని జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ మల్లేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, సూపర్వేజర్లు జ్యోతి కళ, నాగవల్లి, ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్, ఎస్‌బీవీడి సభా హైస్కూల్ హెచ్ఎం మధుసూదన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ దేవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నూలివీడు వీహెచ్‌సీ పరిధిలో సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సు కల్గిన 3825 మంది విద్యార్థులకు గాను 3640 మంది విద్యార్థులకు నులిపురుగు నివారణకు అల్బెన్డాజోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లిలో..

లక్కిరెడ్డిపల్లి : నులిపురుగులు కడుపులో ఉండటం వలన రక్తహీనతకు కారణమవుతాయని, అందుకోసమే ప్రతి విద్యార్థి నులిపురుగు మాత్రలు తప్పక తీసుకోవాలని కోరంపేట వైద్యాధికారి డాక్టర్ సిద్దయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : 0 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ నులిపురుగుల నివారణ మందులను తప్పకవాడాలని అడిషనల్ డీఎంహెచ్ఓ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కేశాపురం గ్రామం దేవలంపేట ఎంపీపీ స్కూల్‌ను ఆయన సందర్శించారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు వేస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతమయ్యాయని నందలూరు, ఆకేపాడు ప్రోగ్రాం ఆఫీసరు డా.సృజన అన్నారు. మంగళవారం నందలూరులో మూడు కళాశాలలు, 57 అంగన్‌వాడీ సెంటర్లలో రెండు సంవత్సరాల పైనున్న 9678 మంది పిల్లలను టార్గెట్‌గా పెట్టుకొని అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను మింగించామన్నారు. ఆకేపాడు పీహెచ్‌సీ పరిధిలో 101 స్కూల్స్, 95 అంగన్‌వాడీ సెంటర్లు, ఒక కాలేజీ ఎంపికై నట్లు వివరించారు. నందలూరు, ఆకేపాడు కలిపి 11890 మంది టార్గెట్‌గా నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో డా.అశ్విని చంద్ర, సీహెచ్ఓ వెంకటనారాయణ, రాజమ్మ, సూపర్‌వైజరు జయప్రకాశ్, శివరాం, ఎంపీహెచ్ఓ రాజు, సిబ్బంది ఆరీఫ్, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మండల కేంద్రంలోని ఎస్‌బీవీడీ సభా హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు డాక్టర్ సానే శేఖర్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు ఉండటం వలన ఆకలి మందగిస్తుందని, రక్తహీనత తగ్గుతుందని, కావున నులిపురుగుల మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశం, ఎంఈఓ రంగనాథయ్య తదితరులు పాల్గొన్నారు.


గాలివీడు: విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను తినిపిస్తున్న సూపర్ వైజర్ దేవేంద్రరెడ్డి


సిద్దవటం: నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న మల్లేశ్వరి


రాయచోటి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రను వేయిస్తున్న దృశ్యం


పుల్లంపేట: ఎస్‌బీవీడీ హైస్కూల్‌లో మాత్రను వేస్తున్న ప్రభుత్వ వైద్యుడు సానే శేఖర్

ఇంటర్ పరీక్షలకు పూర్తయిన ఏర్పాట్లు

- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- నిఘా నీడలో జరుగనున్న పరీక్షలు

నియోజకవర్గంలో మండలాలవారీగా పరీక్షలు రాయనున్న విద్యార్థుల సంఖ్య

మండలం	ప్రథమ సంవత్సరం	ద్వితీయ సంవత్సరం
రాజంపేట	1275	1135
నందలూరు	217	281
వీరబల్లి	126	130
సుండుపల్లె	300	284


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం డెస్కులు సిద్ధం చేసిన దృశ్యం

రాజంపేట టౌన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం రాజంపేట నియోజకవర్గంలో ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో రాజంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కాకతీయ (షిర్డిసాయి), నలంద, గీతాంజలి జూనియర్ కళాశాలు ఉన్నాయి. ఇక నందలూరు, వీరబల్లి, సుండుపల్లె మండలాల్లో ఒక్కొక్క పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు చెందిన విద్యార్థులకు కడపలోని జేఎంజే కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే నియోజకవర్గంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఆయా కేంద్రాల పరీక్షల నిర్వహణ అధికారులు విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మాస్‌కాపీయింగ్‌కు ఏమాత్రం ఆస్కారం లేకుండా ప్రతి గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ద్వారా ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు పరీక్షల జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటారు. పరీక్ష సమయంలో విద్యార్థులు ఆరోగ్య రీత్యా ఏదైనా ఇబ్బంది కలిగినా వెంటనే వైద్యం అందించేందుకు ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. తొమ్మిది గంటలకు పరీక్ష ప్రారంభం కానుంది. తొమ్మిది గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని అధికారులు చెబుతున్నారు.

పకడ్బందీగా పరీక్షలు



ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. చిన్నపాటి పొరపాట్లకు కూడా తావు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకుగాను ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు పలు సూచనలు చేశాం. ముఖ్యంగా విద్యార్థులు పరీక్షా సమయం కంటే అర్ధగంట ముందు పరీక్షా కేంద్రంలోకి చేరుకోవాలి.

– రామిరెడ్డి, చీఫ్ సూపరిండెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజంపేట

నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు



ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్ర వద్ద వదలి వెళ్ళిపోవాలి. అలా కాకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఉంటే చర్యలు తప్పవు.

– నరసింహారావు, సీఐ, రాజంపేట

మానవ చరిత్రను మలుపుతిప్పిన మహావ్యక్తి కార్ల్ మార్క్స


వేడుకలో పాల్గొన్న సీఐటీయూ, యూటీఎఫ్ నేతలు

రాయచోటి అర్బన్ : మానవజాతి చరిత్రను మలుపుతిప్పిన మహావ్యక్తి కార్ల్ మార్క్స్ అని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. జాబీర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామాంజులు అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కార్ల్ మార్క్స్ 140వ వర్ధంతిని నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రమకు తగ్గ వేతనం కోసం వర్గ పోరాటాలే పరిష్కారమని "దాస్ కాపిటల్" "కమ్యూనిస్ట్ మేనిఫెస్టో" లాంటి గ్రంథాలు రచించిన మహామేధావి కార్ల్‌మార్క్స్ అన్నారు. మార్క్సిజానికి కాలం చెల్లిందని పెట్టుబడిదారులు, దోపిడీదారులు, కార్పొరేట్లు కారుకూతలు కూస్తుండడం తగదన్నారు. ఇప్పటికీ ప్రపంచంలోని కోట్లాది మంది పీడిత, తాడిత కార్మికులకు, బడుగుబలహీన వర్గాల ప్రజలు తమ విముక్తి కోసం మార్క్సిజం వెలుగులో పోరాటం చేస్తున్నారన్నారు. కార్ల్ మార్క్స్ ఆశయ సాధనకు నిరంతరం శ్రమించడమే ఆయన నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాళ్లు బంగారు పాప, ఖాజాబి, సిద్దమ్మ, పార్వతిలతో పాటు సభ్యుడు ఫయాజ్‌లు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీలను సన్మానించిన గిరిజన నేతలు

శికారుపాలెంకు వెలుగులు నింపడంపై గ్రామస్తుల హర్షాతిరేకం


కలెక్టర్, జేసీలను సన్మానిస్తున్న శికారుపాలెం వాసులు

రాయచోటి అర్బన్ : వీరబల్లి మండలంలో గిరిజనులు నివసించే శికారిపాలెంకు వెలుగు నింపడానికి ఎంతో కృషిచేసిన కలెక్టర్ గిరీషా పీఎస్‌ను గిరిజనులు మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌తో పాటు జేసీ తమీమ్ అన్సారియా, ట్రాన్స్‌కో ఈఈ చంద్రశేఖర్‌రెడ్డిలను వారు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నేతలు మాట్లాడుతూ దశాబ్దాలుగా చీకట్లో మగ్గుతున్న శికారిపాలెం వాసులకు వెంటనే విద్యుత్ సౌకర్యం కలిపించాలని సీపీఐ తరపున కలెక్టర్‌కు విన్నవించామన్నారు. కలెక్టర్ స్పందించి విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించడంతో వారు యుద్ధ ప్రాతిపదికన శికారుపాలెంకు విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు. దీంతో నాయకులు, గ్రామస్తులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు విశ్వనాథనాయక్, లంబాడా సంఘం రాష్ట్రనేత శంకర్ నాయక్, శికారుపాలెం వాసులు పాల్గొన్నారు.

నూతన కోర్టు నిర్మాణానికి సహకరించండి

నందలూరు(రాజంపేట) : హైకోర్టు పోర్టుపోలియో జడ్జి జయసూర్యను నందలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో న్యాయవాదులు కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దాసరి నరసింహులు మాట్లాడుతూ నందలూరు కోర్టు నూతన భవనాల నిర్మితం చేయాలని కోరామన్నారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు గొబ్బిళ్ల సుబ్బరామయ్య, నాయనపల్లె అనుదీప్, చంద్రమోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలో ఏఐటీఎస్ విద్యార్థుల ఎంపిక


ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో చొప్పా ఎల్లారెడ్డి

రాజంపేట : మోల్డ్‌టెక్ కంపెనీలో ఏఐటీఎస్ విద్యార్థులు ఉద్యోగాలను కైవసం చేసుకున్నారని ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణలు తెలిపారు. మంగళవారం ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న సోమవారం హైదరాబాదుకు చెందిన మోల్డ్‌టెక్ కంపెనీకి చెందిన హెచ్ఆర్(చెన్నై) శ్రీనివాస్ ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనువాసరావు మాట్లాడుతూ 12 మంది విద్యార్థులు ట్రైనీ క్యాడ్ ఇంజనీర్లుగా ప్రతిభచాటి ఉద్యోగాలు పొందారన్నారు.

నవధాన్యాల సాగుతో భూమి సారవంతం

జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరి


చిన్నమండెం : ధాన్యం కిట్లను రైతులకు అందజేస్తున్న ఉమామహేశ్వరి


చిట్వేలి: విత్తన గుళికల తయారీని రైతులకు చూపిస్తున్న అధికారులు

చిన్నమండెం : రైతులు నవధాన్యాల సాగు చేయడం వలన భూమి సారవంతమవుతుందని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వండాడి రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ విభాగం పీఎండీఎస్ వేసే రైతులకు నవధాన్య కిట్లను తయారు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఏఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రైతులందరూ భూమి బీడుగా ఉంచకుండా పీఎండీఎస్ వేసి భూసారాన్ని పెంచుకోవాలన్నారు. దీనివలన భూమిలో ఉన్న సూక్ష్మజీవులను కాపాడాలని తద్వారా భూమిని 365 రోజులు పంటలతో కప్పి ఉంచవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పీఎండీఎస్ వలన పలు రకాల ఉపయోగాలు కలిగి ఉన్నాయన్నారు. అనంతరం రైతుల దగ్గరున్న సీడ్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నవధాన్య కిట్స్ తయారు చేశారు. ఒక కిట్‌లో 18 రకాల విత్తనాలు 12 కేజీల ఉండగా కిట్ ధర రూ.600గా ప్రకటించారు. పలువురు రైతులు డీఏఓ చేతుల మీదుగా నవధాన్య కిట్స్ అందుకున్నారు. కార్యక్రమంలో మండల మాస్టర్ ట్రైనర్ బీవీ నాయక్, ఏఈఓ అనూష, ఎంపీఈఓ శాంతికుమారి, మల్లయ్య, ఇంద్రవతి, ఐసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

చిట్వేలి : నవధాన్యాల సాగుతో భూసారంతోపాటు తినేవారి ఆరోగ్యం బాగుంటుందని మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ పేర్కొన్నారు. మంగళవారం తిమ్మయ్యగారిపల్లిలో మాస్టర్ ట్రైనర్ చిన్నరెడ్డన్న ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో కలిసి విత్తన గుళికలు వేసి 22 రకాల నవధాన్యాలు, కూరగాయలు, ఆకు కూరలు, గడ్డిజాతి విత్తనాలు విత్తుకున్న రైతు రమణయ్య వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీకర్ మాట్లాడుతూ మన ఆరోగ్యం బాగుండాలన్నా, భూసారం పెరగాలన్నా భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంట దిగుబడి బాగా రావాలన్నా ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు మొగ్గు చూపాలని సూచించారు.

ఆస్పత్రికి స్కానింగ్ మిషన్ వితరణ


డాక్టర్లకు స్కానింగ్ మిషన్‌ను అందజేస్తున్న ఐసీఐసీఐ ఫౌండేషన్ సభ్యులు

రాయచోటి టౌన్ : గర్భిణులను పరీక్షించే స్కానింగ్ మిషన్ ఐసీఐసీఐ ఫౌండేషన్ రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ శిరీష, అన్నమయ్య జిల్లా డెవలెప్‌మెంట్ అధికారిణీ రాజేశ్వరి అందజేశారు. మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి సుమారు రూ.4లక్షల విలువ చేసే ఈ మిషన్స్ (రెండు ప్రోబ్స్) అందజేశారు. ఈసందర్భంగా ఆస్పత్రి సూపరిడెంటెంట్ డాక్టర్ చంద్రశేఖర్, గైనకాలజిస్ట్ డాక్టర్ కోటేశ్వరమ్మ వీరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి రోజు గర్భిణులు పరీక్ష చేయించుకోవడానికి క్రమం తప్పకుండా 30- 40 మంది వస్తుంటారని వీరికి ఇకపై నాణ్యమైన వైద్య అందించవచ్చుని చెప్పారు. ఇలాంటి పరీక్షలు చేయించుకోవడానికి పేద ప్రజలకు రూ.1000 నుంచి రూ1500ల వరకు ఖర్చు అవుతుందని అలాంటి ఖర్చులు పేదవారికి తగ్గుతాయని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ


రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న పులిరామ్‌సింగ్

సిద్దవటం : దిగువపేట గాంధీ వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ పులిరామ్‌సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అంతేగాకుండా అంగన్‌వాడీ కేంద్రంలోని జగనన్న గోరుముద్దను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పి.కొత్తపల్లి పీహెచ్‌సీ సీహెచ్ఓ శంషాద్‌బేగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు వెంకటలక్షుమ్మ, సరోజ, అంగన్‌వాడీ వర్కర్, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

లక్కిరెడ్డిపల్లి : నేటి నుంచి జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని వెంకటేశ్వర జూనియర్ కళాశాల చీఫ్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్వీ జూనియర్ కళాశాలలో ఇన్విజిలేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన విద్యార్థి గంటలోపే సెంటర్ వద్ద ఉండాలని, 9 గంటలు దాటిన తరువాత విద్యార్థులను లోపలికి అనువదించరాదని ఆయన పేర్కొన్నారు. ప్రతి రూములోనూ సీసీ కెమెరాలు ఉంటాయని, మాస్ కాపీలు కొట్టే పరిస్థితి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. 9 గంటలు దాటిన తరువాత ఒక్క నిమిషం లేట్ అయినా విద్యార్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని ఆయన సూచించారు.